క్లుప్తంగా

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

కనిగిరి రూరల్: తడి చెత్త, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మానవహారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో చైర్మన్ గఫార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎస్‌కే నాయబ్ రసూల్, ఎంఈఓ, హెచ్‌ఎం జి.సంజీవి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న మెప్మా టీఎంసీ రఘును సన్మానించారు.

నవయుగ కవి గుర్రం జాషువా

నవయుగ కవి చక్రవర్తి, కవి కోకిల గుర్రం జాషువా అని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. జాషువా వర్ధంతి సందర్భంగా స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద ఉన్న విగ్రహానికి పూల మాలలు నివాళులర్పించారు.

30 పోలీస్ యాక్ట్ అమలు

పామూరు: సర్కిల్ పరిధిలోని పామూరు, సీఎస్‌పురం, వెలిగండ్ల మండలాల్లో అక్టోబర్ ఒకటి నుంచి 31వ తేదీ వరకు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని సీఐ ఎం భీమానాయక్ తెలిపారు. ర్యాలీలు, భేటీలు, నిరసన కార్యక్రమాలు చేపట్టవద్దని, అవసరమైతే పోలీసుల అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరికి గాయాలు

కనిగిరి రూరల్: ట్రాక్టర్ బోల్తాపడి ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన పట్టణంలో గార్లపేట రోడ్డులో జరిగింది. వివరాల్లోకి వెళితే.. పునుగోడు వైపు నుంచి కనిగిరి వస్తున్న ట్రాక్టర్‌ను అదే రూట్‌లో వెనుక నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. దీంతో ట్రాక్టర్ ఇంజన్ తిరగబడింది. ప్రమాదంలో డ్రైవర్ పెద్దిరాజు, ట్రాక్టర్‌లో ఉన్న ఓబసులేసు గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

ఎంపీడీఓగా జయమణి బాధ్యతల స్వీకరణ

సింగరాయకొండ: మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా డి.జయమణి శనివారం బాధ్యతలు స్వీకరించారు. జయమణి ఉప్పలపాడు నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. కార్యాలయ సూపరింటెండెంట్‌గా జీవీ కృష్ణారావు కూడా బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై ఇక్కడకు వచ్చారు.

డి.జయమణి

సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి హనీఫ్

సింగరాయకొండ: సూపర్ సిక్స్ పథకాల అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని, వెంటనే సంక్షేమ పథకాలు అమలుచేసి పేదలకు ఆసరా కల్పించాలని సీపీఎం జిల్లాకార్యదర్శి సయ్యద్ హనీఫ్ అన్నారు. మండల శాఖ మహాసభ స్థానికంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ కేంద్రంపై వత్తిడి తెచ్చి రాష్ట్రానికి నిధులు సాధించాల్సింది పోయి మతపరమైన వ్యాఖ్యలతో ప్రజలను రెచ్చగొట్టి ప్రజల మధ్య వైషమ్యాలను సృష్టిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

హోం బేస్డ్ విద్యతో ప్రయోజనం

● జిల్లా సమగ్ర శిక్షా ఏఎంఓ రమేష్



హోం బేసిడ్ విద్యను పరిశీలిస్తున్న ఏఎంఓ రమేష్

పొన్నలూరు: ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు హోం బేసిడ్ విద్య ద్వారా ప్రయోజనం చేకూరుతుందని జిల్లా సమగ్ర శిక్షా ఏఎంఓ రమేష్ అన్నారు. పొన్నలూరులో ప్రత్యేకావసరాలు కలిగిన విద్యార్థులకు ఇంటి వద్దే జరుగుతున్న హోం బేసిడ్ కార్యక్రమాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యతో పాటు ఫిజియోథెరపీ సేవలు పొందుతున్నారన్నారు. ప్రత్యేక విద్యను అందించడంతో పాటు శారీరక ఎదుగుదలకు అవసరమైన చికిత్సలను అందిస్తుండటంతో పిల్లల్లో గణనీయమైన మార్పులు వస్తున్నాయన్నారు. ఎంఈఓలు హరిబాబు, రవిచంద్రబాబు, ఐఈఆర్టీలు సుజాత, శ్రీలక్ష్మి, సీఆర్పీలు సలోమాన్, రాజేష్, మధుబాబు, బాలకోటేశ్వరరావు పాల్గొన్నారు.

30న అవగాహన సదస్సు

వెలిగండ్ల: స్థానిక రైతు సేవా కేంద్రంలో ఈ నెల 30న సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు వ్యవసాయాధికారి ఎస్ రంగాకృష్ణ తెలిపారు. అన్ని శాఖల అధికారులు, రైతులు తప్పనిసరిగా పాల్గొనాలని ఏఓ కోరారు.

చంద్రబాబును దేవుడే శిక్షిస్తాడు



సింగరాయకొండ-ఆలయంలో ప్రదక్షిణలు చేస్తున్న డాక్టర్ సురేష్



టంగుటూరు పోలేరమ్మ తల్లి ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ మంత్రి సురేష్

- టీటీడీ ప్రతిష్టను దిగజార్చేలా బాబు పన్నాగం
- చంద్రబాబుపై మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆగ్రహం

సింగరాయకొండ: తిరుమల లడ్డూ ప్రసాదంపై అనవసర రాద్ధాంతం చేస్తూ భక్తుల మనోభావాలతో ఆటలాడుతున్న సీఎం చంద్రబాబును దేవుడే శిక్షిస్తాడని వైఎస్సార్ సీపీ పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ సభ్యుడు, మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. తిరుమల లడ్డూపై దుష్ప్రచారం చేస్తున్న చంద్రబాబుకు సద్బుద్ధి రావాలని కోరుతూ స్థానిక షిర్డీ సాయి మందిర్‌లో సురేష్ పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల లడ్డూ ప్రసాదం పవిత్రతను దిగజార్చేలా చంద్రబాబు చేస్తున్న ఆరోపణలు కోట్లాది మంది భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసిందన్నారు. చంద్రబాబు 100 రోజుల పాలన వైఫల్యాన్ని డైవర్షన్ చేసేందుకే తిరుమల లడ్డూ ప్రసాదం వివాదాన్ని తెరపైకి తీసుకువచ్చారని మండిపడ్డారు. నెయ్యిలో కల్తీ జరిగితే సమగ్ర విచారణ చేయకుండా కాలయాపన చేస్తూ ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేయడం బాబు నీచ రాజకీయానికి ఉదాహరణ అన్నారు. స్వామి లడ్డుపై చేసిన అసత్య ప్రచారంలో ఇప్పటికే చంద్రబాబు ప్రజల ముందు నవ్వులపాలయ్యారని విమర్శించారు. చంద్రబాబు ఇంత కష్టపడినా స్వామి విశిష్టత కాని, లడ్డూ ప్రసాదం గొప్పతనంపై ప్రజల్లో చెక్కు చెదరలేదన్నారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. అనంతరం షిర్డీ సాయి మందిర్‌లో డాక్టర్ సురేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు 100 టెంకాయలు కొట్టారు. కార్యక్రమంలో పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, మసనం వెంకట్రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ రాపూరి ప్రభావతి, ఎంపీటీసీ గోళ్లమూడి అశోక్‌రెడ్డి, ఏపూరి శ్రీనివాసులు, బల్లెల ప్రభాకరరెడ్డి, సోమిశెట్టి సురేష్, గాదంశెట్టి గుప్తా, షేక్ పటేల్, షేక్ కరీం, షేక్ అల్లాభక్షు, పి.శ్రీనివాసులరెడ్డి, మాదాల శంకర్, రావినూతల అంకయ్య, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరు: ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే పవిత్ర తిరుమల లడ్డుపై సీఎం చంద్రబాబునాయుడు దుష్ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. చంద్రబాబుకు సద్బుద్ధి ప్రసాదించాలని కోరుతూ స్థానిక పోలేరమ్మ తల్లి దేవాలయంలో శనివారం పూజలు చేశారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తరువాత పాలన చేతగాని అసమర్థ ముఖ్యమంత్రి చంద్రబాబు తన వైఫల్యాలను ప్రజలు గ్రహించకుండా ఉండేందుకే కోట్లాది మంది భక్తుల విశ్వాసాలతో ఆటలాడుతున్నారన్నారు. తిరుమల లడ్డూపై ఉన్నత స్థాయిలో కమిటీ వేసి నిష్పక్షపాతంగా నిజాలు వెలికితీయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పుట్టా వెంకట్రావు, బొట్ల రామారావు, ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాస్, వల్లం రెడ్డి రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఈదా వెంకటరెడ్డి, తక్కెళ్లపాటి సుధాకర్, తన్నీరు విరనారాయణ, దుగ్గిరాల పెద్రాజు, పమిడి హరికృష్ణ, బొడ్డు రవీంద్ర, దేవరపల్లి మురళీ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుది దుష్ట బుద్ధి



కనిగిరి వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న దద్దాల నారాయణ యాదవ్, పార్టీ నేతలు

- డైవర్షన్ పాలిటిక్స్‌లో బాబు దిట్ట
- వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ధ్వజం

కనిగిరి రూరల్: 'సీఎం చంద్రబాబు నాయుడిది దుష్ట బుద్ధి అని, కావాలనే రాష్ట్రంలో మతద్వేషాలను రెచ్చగొడుతూ.. దుర్మార్గపు, అసత్య రాజకీయాలకు తెరలేపాడ'ని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. టీటీడీ లడ్డూపై వివాదం సృష్టించి నీచ రాజకీయాలకు పాల్పడుతున్న సీఎం చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ శనివారం స్థానిక గార్లపేట రోడ్డులోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్, పీడీసీసీబీ వైఎం ప్రసాద్‌రెడ్డి(బన్నీ), మున్సిపల్ చైర్మన్ గఫార్, ఎంపీపీ ప్రకాశం, జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, లక్ష్మీ కాంతం రెడ్డి, చప్పిడి సుబ్బయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ సీహెచ్ సాల్మన్ రాజులతో పాటు పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ రాజకీయ దుర్బుద్ధితోనే పచ్చి అబద్ధాలతో తిరుమల లడ్డు ప్రసాదాన్ని చంద్రబాబు, కూటమి నేతలు అపవిత్రం చేశారని ఘాటుగా విమర్శించారు. చంద్రబాబు తన స్వార్థ రాజకీయాల కోసం కోట్లమంది భక్తుల మనోభావాలను దెబ్బతీయడం సరైంది కాదన్నారు. ఎటువంటి ఆధారాలు లేకున్నా.. కావాలని లడ్డు పవిత్రతపై రాద్ధాంతం చేశాడని విమర్శించారు. రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తిగా విఫలం చెందిందన్నారు. చంద్రబాబు పాలన వైఫల్యం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే పవిత్రమైన లడ్డు వివాదాన్ని తెరపైకి తీసుకువచ్చారన్నారు. ఈ వ్యవహారం చివరకు చంద్రబాబుపైకి రావడంతోనే డైవర్షన్ చేసేందుకు తిరుమలకు రావాలంటే డిక్లరేషన్ చేయాలని కొత్త అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారని ఘాటుగా విమర్శించారు. చంద్రబాబు రాక్షస ధోరణిపై ప్రజా తిరుగుబాటు ఖాయమన్నారు. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిపై తగిన సమయంలో ప్రజలే తగు రీతిలో బుద్ధి చెప్తారన్నారు. రాబోయేది జగనన్న ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, సూరసాని మోహన్‌రెడ్డి, ఓమెగారామిరెడ్డి, ఎస్‌కే చాంద్ బాషా(బుజ్జీ), ఆవుల భాస్కర్‌రెడ్డి, ఏ తిరుపతిరెడ్డి, జి.బొర్రారెడ్డి, డీపీ సుబ్రహ్మణ్యం, జి.ఆదినారాయణరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, కొండారెడ్డి, జయపాల్‌రెడ్డి, నారాయణస్వామి, ఎస్ మధు, సిరుప గోవర్ధన్‌రెడ్డి, డాక్టర్ రసూల్, దేవకి రాజీవ్, సిద్ధారెడ్డి, శ్రీహరిరెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, దద్దాల రాములు, తూము వెంకటేశ్వర్లు, బ్రహ్మారెడ్డి, పులి శ్రీనివాసులరెడ్డి, చింతం శ్రీనువాసుల యాదవ్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుల పూజలు



చెన్నిపాడు సంగమేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కొండపి శివాలయంలో పూజల్లో వైఎస్సార్ సీపీ నేతలు



నరసరాజుపాలెంలోని పోలేరమ్మతల్లి ఆలయంలో పూజలు

పొన్నలూరు: సీఎం చంద్రబాబునాయుడు తన స్వార్థ రాజకీయాలకు పవిత్రమైన టీటీడీ లడ్డూపై అసత్య ప్రచారాలు చేస్తూ దేవాలయ ప్రతిష్టతను అపవిత్రం చేశారని, ఆ పాప ప్రక్షాళన కోసం చెన్నిపాడు సంగమేశ్వరం దేవాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, ముళ్ళమూరి వెంకటేశ్వర్లు, అనుమోలు ప్రసాద్, దావులూరి మాల్యాద్రి, మన్నెం రవణయ్య, ఇడవలపాటి మాధవ, కాటా మాధవ, వెన్నపూస శ్రీనివాసులురెడ్డి, తిరుపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండపి (సింగరాయకొండ): టీటీడీ లడ్డూపై చంద్రబాబు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ బాబుకు సద్బుద్ధి రావాలని కోరుతూ వైఎస్సార్ సీపీ నేతల ఆధ్వర్యంలో కొండపి శివాలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఆరికట్ల కోటిలింగయ్య, జేసీఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, సీనియర్ నాయకులు బొక్కిసం సుబ్బారావు, వైస్ ఎంపీపీ రావులపల్లి కోటరాజు, ఆరికట్ల హరినారాయణ,వల్లం రెడ్డి రమణారెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మర్రిపూడి: టీటీడీ లడ్డూ ప్రసాదంపై సీఎం చంద్రబాబునాయుడు అసత్య ప్రచారం చేశారని, ఆ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు, బాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దొద్దాలి మల్లికార్జున ఆధ్వర్యంలో నర్సరాజుపాలెం పోలేరమ్మ ఆలయంలో పూజలు చేశారు. సర్పంచ్ యాళ్లరాణి హనుమంతరావు, లగడపాటి మాధవరావు, చేకూరి శ్రీనివాసరావు, జి.సుబ్బారాయుడు, జి.మల్లికార్జున, పి.బ్రహ్మయ్య, టి. దయానందరావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి సురేష్‌కు సన్మానం



సురేష్‌ను సత్కరిస్తున్న పార్టీ నేతలు

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ సభ్యునిగా నియమితులైన కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను పార్టీ నాయకులు, కార్యకర్తలు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి, మసనం వెంకట్రావు, షేక్ పటేల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రిటైర్డు ఎంపీడీఓ ప్రసాద్‌రావును పరామర్శించిన దద్దాల



ప్రసాద్‌రావును పరామర్శిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: విశ్రాంత ఎంపీడీఓ చీమలమర్రి ప్రసాద్‌రావును వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ శనివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెసుకున్నారు. పీడీసీసీబీ మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, సూరసాని మోహన్‌రెడ్డి, దాసరి మురళీ, పులి శ్రీనివాసులరెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, రాజశేఖరరెడ్డి, స్వర్ణ ఏడుకొండలురెడ్డి పాల్గొన్నారు.

రేబిస్ వ్యాక్సిన్ వేయించాలి



కుక్కలకు వ్యాక్సిన్ వేస్తున్న పశువైద్యాధికారి

సింగరాయకొండ: పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా రేబిస్ వ్యాక్సిన్ వేయించుకోవాలని పశువైద్యాధికారి హజరత్ అన్నారు. ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా శనివారం ప్రభుత్వ పశువైద్యశాలలో కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్ వేశారు. 58 కుక్కలకు వ్యాక్సిన్ వేశారు.

ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి



లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ మురళి



హనుమంతునిపాడులో మాట్లాడుతున్న ఎంపీడీఓ సుబ్బరాయుడు

కొండపి (సింగరాయకొండ): ప్రధానమంత్రి ఆవాస్ యోజన-1లో మంజూరైన లబ్ధిదారులు త్వరగా తిన పూర్తి చేయాలని తహసీల్దార్ పి. మురళి అన్నారు. మన ఇల్లు-మన గౌరవంపై లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ మార్చి తరువాత ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తే నిధులు రావన్నారు. ఎంపీడీఓ రమణమూర్తి, హౌసింగ్ ఏఈ భూపతి, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు మార్చి నాటికి పూర్తి చేయాలని ఎంపీడీఓ ఎం రంగ సుబ్బారాయుడు అన్నారు. మండలంలోని వేములపాడు సచివాలయంలో మన ఇల్లు- మన గౌరవం కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పనులు జరుగుతున్న వాటికి వెంటనే చెల్లింపులు చేస్తారన్నారు. హౌసింగ్ ఏఈ కొండయ్య, ఈఓఆర్డీ షేక్ షరీఫ్, కార్యదర్శి రాజు, సర్పంచ్ రామయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్



సీపీఐ శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న డివీవీఎస్ వర్మ

పామూరు: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వంతో పాటు ఆర్‌ఎస్‌ఎస్ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నాయని సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి ఎం వెంకయ్య అన్నారు. స్థానిక నీరుకట్టు మస్తానయ్య ప్రాంగణంలో సీపీఐ రాజకీయ శిక్షణ తరగతులు శనివారం రెండవ రోజు జరిగాయి. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ శిక్షణ తరగతులు జిల్లాలో సీపీఐ ఎదుగుదలకు దోహదపడాలని సూచించి కమ్యూనిస్టు చరిత్ర, నిర్మాణంపై వివరించారు. డాక్టర్ క్షేత్రపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్ మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ఐక్యతను దెబ్బతీస్తోందని, దీన్ని తిప్పికొట్టాల్సిన అవసరముందన్నారు. దేశ చరిత్ర, సంస్కృతి, నిజమైన నాగరికత అంశంపై బిఎన్.సాగర్ వివరించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నేపల్లి లక్ష్మీనారాయణ, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రావు పర్యవేక్షించారు.

రెండో రోజు కొనసాగిన ఆందోళన



మాట్లాడుతున్న అనీల్ కుమార్, హరికృష్ణ

కనిగిరి రూరల్: విద్యుత్ శాఖలో అక్రమ బదిలీలకు నిరసనగా శనివారం రెండో రోజు స్థానిక ఈఈ కార్యాలయం వద్ద ఏపీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్ ఎస్ ఎస్ అనీల్‌కుమార్, సీహెచ్ హరికృష్ణ మాట్లాడుతూ నియమ నిబంధనలు పాటించకుండా జాబితాల్లో లేని వారికి కూడా బదిలీలు చేశారని ఆరోపించారు. సబ్‌స్టేషన్లు ప్రైవేట్‌పరం చేయడానికి ఎగ్జిక్యూటీ ఇంజనీర్ ఎం హరిబాబు కనిగిరికి వచ్చిన రోజునే ప్రతిపాదనలు పంపారని ఆరోపించారు. కోర్టు స్టే ఉన్నా బదిలీల ప్రక్రియలో నిబంధనలకు విరుద్ధంగా ఈఈ వ్యవహరించారని విమర్శించారు. విద్యుత్ ఈఈ నిరంకుశత్వ వైఖరిపై, అక్రమ బదిలీలపై విచారణ జరిపించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ శ్రీనివాసులు, ఎస్‌కే అబ్దుల్ కరీం, జి.కృష్ణా, జి.రమేష్, ఆరు మండలాల విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుర్రం జాషువా కృషి ఎనలేనిది



జాషువా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

సీఎస్‌పురం(పామూరు): సామాజిక అభ్యున్నతి, సంఘ సంస్కరణకు గుర్రం జాషువా చేసిన కృషి ఎనలేనిదని ఎంపీయూపీ పాఠశాల హెచ్‌ఎం సయ్యద్ ఖాజా రహంతుల్లా అన్నారు. మండలంలోని ఉప్పలపాడు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గుర్రం జాషువా జయంతి నిర్వహించారు. ఉపాధ్యాయులు యల్.ఆంథోని, డి.పున్నమ్మ, షేక్.నాయబ్‌రసూల్, ఎం రామయ్య, జె.ఎస్.ఆనంద్‌బాబు, పాల్గొన్నారు.

సస్యరక్షణ పద్ధతులు పాటించాలి

పీసీపల్లి: ఆధునిక సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి శైలజ అన్నారు. మండలంలోని మారెళ్లలో రైతులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కంది, మిరప, మినుము పంటల్లో వచ్చే పురుగులు, తెగుళ్ల గురించి వివరించారు. మండల వ్యవసాయాధికారి షారుక్ మాట్లాడుతూ రైతులు సాంకేతిక సమాచారంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఏఈఓ పుల్లయ్య, వీఏఏ మనోహర్, సాయిప్రియ, కిషోర్, రైతులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక





జిల్లా పోటీలకు ఎంపికైన వీరభద్రాపురం, కంభాలదిన్నె జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు



జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థులు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ నాగేంద్రవదన్

పామూరు: మండలంలోని కంబాలదిన్నె, వీరభద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలకు చెందిన విద్యార్థులు నియోజకవర్గంలోని కంచర్లవారిపల్లె జెడ్పీహెచ్‌ఎస్‌లో జరిగిరి నియోజకవర్గ స్కూల్ గేమ్స్‌లో సత్తా చాటి జిల్లా పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా శనివారం ఆయాపాఠశాలల్లో హెచ్‌ఎంలు జి.కోటిరెడ్డి, మహబూబ్‌ఖాన్ ఆధ్వర్యంలో విద్యార్థులను అభినందించారు. వీరభద్రాపురం జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన విద్యార్థులు వాలీబాల్‌లో బాల బాలికల విభాగం అండర్-14, అండర్-17లో 10 మంది ఎంపికయ్యారు. పూజ, అనూష, మంజుల, మానస, బుజ్జి, లక్ష్మీ, నవ్యభారతి, రూప, హుస్సేన్‌బీ, భరత్‌లు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. కంబాలదిన్నె జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన విద్యార్థులు కబడ్డీ బాలికలు అండర్-14 విభాగంలో ప్రవళిక, శరణ్యలు, అండర్-17లో శరణ్య, లిఖిత, మనీషా, కేశవర్ధిని, సాయితేజస్విని, బాలుర విభాగం అండర్-14లో ప్రవీణ్‌కుమార్, హనీఫ్, అండర్-17లో బాలాజీ, ప్రసాద్, జగన్‌లు ఎంపికకాగా వారిని ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు అభినందించారు. పీఈటీలు వై.శివనాగరాజు, నరసింహారావు, ఉపాధ్యాయులు ఏవీ సుబ్బరాజు, ఎస్‌కే.బాష, పి.కోటేశ్వరరావు, అనంతనాగలక్ష్మి, మధుసూదనరావు, జి.ప్రసాదు ఉన్నారు.

పోటీలతో నైపుణ్యాల వెలికితీత

జరుగుమల్లి(సింగరాయకొండ): విద్యార్థులు పోటీల్లో పాల్గొనడం ద్వారా నైపుణ్యాలు వెలికితీయవచ్చని ఎంఈఓ బి.నాగేంద్రవదన్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. వక్తృత్వ పోటీల్లో ప్రథమ బహుమతి జరుగుమల్లి హైస్కూల్ విద్యార్థి కె.నితీష్, ద్వితీయ బహుమతిని కె.బిట్రగుంట కేజీబీవీ విద్యార్థిని టి.మహర్షిని, వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతిని జరుగుమల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని సీహెచ్ భవ్యశ్రీ, ద్వితీయ బహుమతిని కె.బిట్రగుంట కేజీబీవీ విద్యార్థిని సీహెచ్ స్ఫూర్తి గెలుచుకున్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

జిల్లా జట్టుకు ఎంపిక

సింగరాయకొండ: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం అండర్-14, 17 బాలబాలికల హ్యాండ్ బాల్ ఎంపికలు నిర్వహించారు. పోటీలను ఎంఈఓ కత్తి శ్రీనివాసరావు ప్రారంభించారు. పోటీల్లో 300 మంది క్రీడాకారులు పాల్గొనగా ఉత్తమ ప్రతిభ కనబరచిన వారిని ఎంపిక చేశారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలి



దూబగుంట్ల పడమటి పల్లెలో ప్లాస్టిక్ నియంత్రణపై అవగాహన ర్యాలీ

పామూరు: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోళ్ల పద్మజ, స్వయంకృషి స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు షేక్.నాయబ్‌రసూల్ అన్నారు. మండలంలోని దూబగుంట్ల పడమటిపల్లెలో శనివారం స్వచ్ఛతా హి సేవ నిర్వహించారు. భావితరాలకు మెరుగైన, స్వచ్ఛమైన గాలిని, వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, మొక్కలు నాటి పెంచాలని లేకపోతే భావితరాలు క్షమించవన్నారు.

303 పొగాకు బేళ్లు తిరస్కరణ

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శనివారం జరిగిన వేలంలో 303 పొగాకు బేళ్లను వ్యాపారులు తిరస్కరించారు. అయితే లో గ్రేడ్ పొగాకుకు రూ.30 తగ్గించడంతో రైతులు లబోదిబోమంటున్నారు. వేలానికి 1308 బేళ్లు రాగా 1005 బేళ్లను కొనుగోలు చేశారు. గరిష్ట ధర రూ.358, కనిష్ట ధర రూ.160, సరాసరి రూ.286.09 పలికింది. వేలంలో 46 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

కొండపి(సింగరాయకొండ): స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శనివారం నిర్వహించిన వేలంలో 1171 బేళ్లను కొనుగోలు చేసినట్లు నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. చిన్నవెంకన్నపాలెం, వెన్నూరు గ్రామాలకు చెందిన రైతులు 1502 బేళ్లను వేలానికి తీసుకురాగా 1171 బేళ్లను కొనుగోలు చేసి 331 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.358, కనిష్ట ధర రూ.150 పలికింది.

పౌష్టికాహారంతో రక్తహీనత నివారణ



వీరభద్రాపురంలో పౌష్టికాహార ఆవశ్యకతను వివరిస్తున్న సూపర్‌వైజర్ పార్వతి

పామూరు: కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత సమస్యను అధికమించవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం.వి.ఎస్.పార్వతి అన్నారు. మండలంలోని వీరభద్రాపురం ఎంపీపీఎస్ పాఠశాలలో శనివారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. అనంతరం బాలికలకు రక్తపరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు. సెక్టార్ సమావేశం నిర్వహించి అంగన్‌వాడీ కేంద్ర నిర్వహణపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం కోటిరెడ్డి, ఎంపీపీఎస్ హెచ్‌ఎం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీఓ ఎం.రంగసుబ్బరాయుడు, ఎంఈఓ ఎస్.రమణయ్య అన్నారు. స్థానిక కస్తూర్బా పాఠశాలలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు షేక్‌గౌష్ నిసా బేగం, కృ పావరం, పాఠశాల ఎస్‌ఓ ఇందిరా సుహాసిణి, కార్యకర్తలు పాల్గొన్నారు.



హనుమంతునిపాడులో మాట్లాడుతున్న ఎంపీడీఓ రంగసుబ్బరాయుడు